కథ

# తరభనమైజని

-పొత్తూరి రాజేంద్రప్రసాద్ శర్మ

''చైతన్యా!''

పిలుపు విని ఠక్కున ఆగిపోయాను. బెంగుళూరు వంటి మహా నగరంలో నన్ను పిల్చిందెవరా అని ఆశ్చర్యపడుతుండగా ''నువ్వో కాదో అనుకున్నాను... ఎక్కడుంటున్నావు? ఏం చేస్తున్నావు?'' ప్రశ్నల వర్షం కురిపిస్తున్న అందాల భామ ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది.

''నేనూ ... గుర్తు రాలేదా? ఏమిటలా ఆశ్చర్యపోతున్నావు?'' చేత్తో నడుంమీద పొడిచింది. ఒక్కసారిగా ఒళ్ళు జల్లుమంది. నరాలు జిల్లుమన్నాయి.

''వైజాగ్‌లో డాబా గార్డెన్స్ వద్ద మా ఇంటి పక్క అద్దె గదిలో ఉండేవాడివి కదా? నేనూ స్వప్నని-'' అంది.

అంతే! మబ్బులు విడిపోయాయి.

స్వప్నలో ఎంత మార్పొచ్చింది? సన్నగా పీలగా ఉండే ఆమె ముద్దబంతి పూవులా తయారైంది. మనిషి ఆరోగ్యంగా, నిండుగా ఉంది. బుగ్గల్లో కెంపులున్నాయి. శరీరంలో ఎత్తులున్నాయి ... మొత్తం మీద స్వప్నలో కట్టిపడేసే సౌందర్యం నిండి ఉంది.

''మా ఫ్రెండ్‌ని ట్రయినెక్కించడానికి వచ్చాను. ఈ స్టేషన్‌లో నువ్వు కన్పించడం విశేషం. ఏం చేస్తున్నావు? ఎందుకొచ్చావు?'' అడిగింది స్వప్న.

''కాకినాడలో ఉంటున్నాను. మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పని చేస్తున్నాను. ఆ పని మీద బెంగుళూరు వచ్చాను!''

''పద చైతన్యా! ఇంటికి వెళ్ళి మాట్లాడుకుందాం. ఇప్పుడు నీకు ఖాళీయే కదా?'' నా జవాబుకోసం చూడకుండా ఆటోని పిల్చి అందులో కూర్చుంది.

నాకీ ఆహ్వానం గమ్మత్తుగా ఉంది.

ఆటోలో నన్నంటుకుని కూర్చున్న స్వప్న ఏవేవో కబుర్లు చెబుతున్నప్పటికీ నా బుర్రకేమీ ఎక్కడం లేదు. కుదుపులకి మెత్తగా తగులుతున్న ఆమె ఎత్తులు ఉన్మత్తుణ్ని చేస్తున్నాయి.

స్వప్న ఎంతలా మారిపోయింది?

కాలేజీలో చదవడానికి ఆమె పక్కింట్లో అద్దెకు దిగడం ... రోజూ కిటికీలోంచి ఆమె వైపు దొంగ చూపులు చూడటం మర్చిపోలేను. అందరికీ కామన్‌గా ఉన్న బాత్‌రూంలో స్నానం చేసి వస్తున్న స్వప్నని తను ఢీకొట్టడం - వంటికి చుట్టుకున్న టర్కీ టవల్ జారిపోయి నీటి ముత్యాల మధ్య ఆమె పచ్చని శరీరం తన కంటపడటం ... ఆ తర్వాత వారం రోజులు ఆమె వైపు చూడటానికే సిగ్గుపడటం ... ఇంకా గుర్తున్నాయి. చదువైపోవడంతో గది ఖాళీ చేయడంతో రూట్ మారిపోయింది.

''ఏం చైతన్యా! మౌనంగా వున్నావు?''

ఆలోచనల నుంచి బైటపడ్డాను.

''ఇదే మా ఇల్లు!'' ఆటో ఆగింది.

తాళంవేసి లోనికి తీసుకు వెళ్ళింది. ఇల్లు చిన్నదే అయినా నీటుగా ఉంది. ఫ్యాన్ వేసి ఫ్రిజ్‌లో మంచినీళ్ళు ఇచ్చింది - ''కాఫీ తెస్తానుండు!'' అంటూ వంట గదిలోకి దారితీసింది.

''కాఫీ ఎందుకు? నా దగ్గర ఇది ఉంది!'' అంటూ విస్కీ బాటిల్ ఓపెన్ చేశాను. కాంపుల్లో ఉన్నప్పుడు దీని అవసరం నాకు ఉంటుంది. స్వప్న అభ్యంతరం చెప్పలేదు.

''మీ వారు లేరా?'' అడిగాను.

''కేంపుకి వెళ్ళారు! మరో వారం రోజుల వరకూ రారు. ప్రతి నెలా సగం రోజులు కాంపుల్లోనే ఉంటారు!''

''నాలాంటి ఉద్యోగమేనన్నమాట ... అవునూ స్వప్నా! ఒక్కదానివే నీకెలా ఉబుసుపోతుంది!'' చొరవ తీసుకుని అడిగాను.

''చైతన్యా! కొన్ని పరిస్థితులను తట్టుకోవాలి. కొన్నింటికి ఎదురీదాలి. కొన్నింటికి తలవంచాలి. మన చేతిలో ఏమీ లేదు!'' స్వప్న గొంతులో గుర్తు తెలీని బాధ మెలితిరిగి సన్నని సవ్వడి వినిపించింది.

ఆ తర్వాత ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం.

చూపుల పరిచయం మాత్రమే ఉన్న మా మధ్య ఇంతటి సాన్నిహిత్యం ఎలా ఏర్పడిందో అర్థం కావడం లేదు. ప్రకృతి సిద్ధమైన ఆకర్షణో..ఆడవాళ్ళ విషయంలో నాకున్న ఆసక్తో తెలియడం లేదు ...

''వస్తాను స్వప్నా! ఈరోజు ముఖ్యమైన మీటింగ్ ఉంది. మరో మూడు రోజులు బెంగుళూరులోనే ఉంటాను. రేపు వస్తాను ...'' అంటూ లేచాను.

''తప్పకుండా వస్తావు కదూ?'' వెను తిరిగిన నా మెడ వంపులో స్వప్న వెచ్చని ముద్దు పెట్టింది.

ఆమె బుగ్గమీద నేనూ ముద్దు పెట్టి బాకీ తీర్చి నవ్వుతూ బైటికి వచ్చేశాను.

***

''చైతన్యా! కాకినాడ నుంచి మీ మిసెస్ ఫోన్ ... లైన్లో ఉన్నారు!'' మీటింగులో ఉన్న నాకు అందిన సమాచారంతో ఫోన్ దగ్గరికి వెళ్ళాను.

''ఏమండీ బాబుకి జ్వరం. టెంపరేచర్ ఎక్కువగా ఉంది. గాబరాగా ఉంది. మీరెప్పుడు వస్తున్నారండీ?..'' అవతల నుంచి శ్రీమతి జానకి.

నాకు చిర్రెత్తుకు పోయింది.

''ఈ విషయం చెప్పడానికేనా ఎస్‌టిడి చేశావు? డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళి చూపించు... ఇలా ప్రతిదానికీ గాబరా పడటం నాకు అస

విందు చేసిన దృశ్యం గుర్తుకొస్తేనూ ...''

స్వప్న మొహం సిగ్గుతో ఎర్రబడింది.

ఇంతలో కరెంటు కట్ అయింది. చిక్కటి చీకటి.

నా ఎదురుగా సోఫాలో కూర్చున్న స్వప్న అస్పష్టమైన ఆకారం మాదిరి కన్పిస్తోంది. మెల్లగా లేచి ఆమెను సమీపించాను.

ఆమె కూడా లేచి నిల్చుంది.

గట్టిగా హత్తుకున్నాను.

''చైతన్యా!'' అంది మత్తుగా ఆమె తల నా గుండెల మీద దాచుకుంది. షర్టు గుండీలు విప్పి నోటితో నా గుండెల మీద వెంట్రుకలతో ఆడుకుంటోంది.

నా చెయ్యి ఆమె నడుం మీదకి వెళ్ళింది - చీర జారిపోయింది.

## తుఫాను .. ప్రశాంతత



'బాజీఘర్', 'మై కిలాడీ తూ అనాడీ'ల తర్వాత నీకు చెప్పుకోదగ్గ హిట్ లేదేంటి పొడుక్కాళ్ళ పాపా? అనడిగితే శిల్పా షెట్టి ఏం చెబుతోందో తెలుసా! 'తుఫాను ముందుండే ప్రశాంతత అలాగే ఉంటుంది!' అని. ఇంతకీ తుఫాను అక్షయ్ సంగతిక అయిపోయినట్టేనామరీ! అంటే పెదవి విప్పడం లేదు శిల్పాషెట్టి.

నా చెయ్యి లంగా మీదకి వెళ్ళింది - లంగా జారికింద పడింది. నా చెయ్యి ఆమె ఎత్తు గుండెల మీదికి వెళ్ళింది - ఆమె జాకెట్ జారిపోయింది.

స్వప్నని నడిపించుకుని పక్కనున్న డబుల్ కాట్‌పై పడవేశాను..

''చైతన్యా!'' అంటూ చుట్టుకుపోయింది.

తెల్లవార్లూ స్వప్నకీ నాకూ నిద్రలేదు.

స్వప్న ఇంతలా సహకరిస్తుందని అనుకోలేదు. ఆమె ఉద్రేకం నాలో మగతనాన్ని రెచ్చగొట్టింది.

ఆ రోజే కాదు. వరుసగా మూడు రోజులు స్వప్నని నాదాన్ని చేసుకున్నాను. స్వర్గం అంచులు చూసి ఆనందాన్ని అనుభవించాను.

ఎంతో రిజర్వుడుగా ఉండే స్వప్నలో ఇంతమార్పు, తెగింపు ఎలా వచ్చాయో అర్థం కావటం లేదు.

***

''స్వప్నా! ఈరోజే కాకినాడ వెళ్ళిపోతున్నాను ... మీ ఆయన ఎప్పుడొస్తారు?'' అడిగాను.

''బహుశా .. మరో రెండ్రోజుల్లో రావచ్చును!''

''బెంగుళూరు బయలుదేరేటప్పుడు తెల్సిన వారెవరూ లేరని భయపడ్డాను. కానీ ఇక్కడ నువ్వు ఇచ్చిన కంపెనీ మరిచిపోలేను ... స్వప్నా చెయ్యి వేస్తే చాలు షాక్ కొట్టేటట్లుండే నీలో ఇంతటి తెగింపు వచ్చిందంటే ఆశ్చర్యంగా ఉంది. నువ్వు చాలా మారిపోయావు!''

చాలాసేపు స్వప్న మాట్లాడలేదు. తర్వాత అంది - ''లేదు చైతన్యా! పరిస్థితులు మనుషుల్ని మార్చేస్తాయి. నెలలో పదిహేను రోజులు కేంపులో ఉండి ... ఇక్కడున్నప్పుడు మందుబోటిలు పట్టుకుని తిరిగే నా భర్త నాకేం సుఖం అందించగలడు చెప్పు? తెచ్చిన సంపాదనంతా తాగడంతో ఇల్లు గడవడం ఎంత కష్టం. ఆయనకి నేనొక్కత్తెనే కాదు. ప్రతీ ఊర్లోనూ ఎవర్తో ఒకత్తి ఉందిట. అతను అంతలా తిరుగుబోతులా ఉంటే కోర్కెలను అణుచుకుంటూ నేనెనా పడి ఉండేది? అందుకే నా స్వేచ్ఛని నేను వెదుక్కుంటున్నాను-''

నేనేం మాట్లాడలేకపోయాను.

''చూడు చైతన్యా! నేనేదో బరితెగించిన ఆడదాన్నని అనుకోవచ్చు. కాని ఒక్క విషయం. వీధిలో పడిన ప్రతి స్త్రీకి ఒక కథ ఉంటుంది. భర్త అంటే ఎంతో గొప్పగా ఊహించుకున్నాను. నెలలో అన్ని రోజులూ నా దగ్గరే ఉండాలని ... నాతోనే గడపాలని ... విచ్చలవిడి డబ్బు ఖర్చుకు ఆయన దూరంగా ఉండాలని అనుకున్నాను. కానీ వాస్తవం వ్యతిరేకంగా ఉంది. భర్తతో సంతృప్తి లేనప్పుడు ... అతడు ఇతరులతో తృప్తి పొందుతున్నప్పుడు ఏ భార్య అయినా ఏం చేస్తుంది? భర్త ఎలాంటి వాడైనా అతడే దైవం అంటూ కూర్చునే రోజులు పోయాయి ...'' అంది స్వప్న.

నాలో ఆలోచనలు సుళ్ళు తిరిగాయి.

***

స్వప్న స్థానంలో నా భార్య జానకిని ఊహించాను.

ఇద్దరి పరిస్థితులూ ఒకటే. నాలాగే ఉన్న భర్త వల్ల స్వప్న తప్పు దారి పట్టింది. అలా అవడానికి ఆమె భర్తే కారణమని స్పష్టమైంది. మరి జానకి ...?

ఊహించలేకపోయాను.

నిజమైన భర్తలా ప్రవర్తించకపోతే ఆమె నిజమైన భార్యలా ఉండదు ... ఉండలేదు.

అందుకే ...

మందు మానేశాను. తిరుగుడు మానేశాను.

తిరుగుడు ఉద్యోగానికి గుడ్‌బై చెప్పేసి నా భార్య కోరిక ప్రకారం మా బావమరిది కంపెనీలో పార్టనర్‌షిప్ తీసుకున్నాను. నిత్యం భార్యాపిల్లలకు అందుబాటులో వారి సుఖ సంతోషాల్లో పాలుపంచుకుంటున్నాను.

ఎందుకంటే -

ఇప్పుడు నేను నిజమైన భర్తని.